## కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

● రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు చిట్టెం సుచరితారెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న చిట్టెం సుచరితారెడ్డి

ఊట్కూర్, నవంబర్ 24: కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దని రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు, ఎమ్మెల్యే చిట్టెం సతీమణి సుచరితారెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక పంచ్ మసీదు వద్ద ప్రార్ధనల అనంతరం ఆమె ముస్లింలను కలిసి మాట్లాడారు. మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ సమస్యలను ముందుండి పరిష్క రించిన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, శివరామరాజు, వెంకటేశ్‌గౌడ్, తరుణ్, మహేశ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, గంగాధర్ చారి, జమీర్, రహిమాన్, సమీఉల్లాఖాన్, ఎంఐఎం నాయకులు ఇస్మాయిల్, పాష తదితరులు పాల్గొన్నారు.

### అధిక మెజార్టీతో గెలిపించాలి

మక్తల్ టౌన్, నవంబర్ 24: ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు చిట్టెం సుచరితారెడ్డి అన్నారు. శుక్రవారం మక్తల్ మండలం కాట్రేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సుచరిత రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆమె గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపిస్తున్న ప్రజానాయకుడు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని అధిక మెజార్టీతో మరోసారి గెలిపించి మక్తల్ అసెంబ్లీ స్థానాన్ని సీఎం కేసీఆర్ కు కానుకగా అందివ్వాలని కోరారు.

## ఎన్నికలప్పుడే కనిపిస్తరు

● బీఆర్ఎస్ నాయకుడు చిట్టెం చాణక్యరెడ్డి



ప్రచారం చేస్తున్న చిట్టెం చాణక్యరెడ్డి

ఊట్కూర్, నవంబర్ 24: ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు గ్రామాల్లో కనిపిస్తరని బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎమ్మెల్యే చిట్టెం తనయుడు చిట్టెం చాణక్యరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బిజ్వారం, కొత్తపల్లి, పాతపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మో హన్‌రెడ్డికి మద్దతుగా ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే బీఆర్ఎస్‌నే మళ్లీ గెలిపించుకోవాలని కోరారు. గ్రామాలకు తారు రోడ్డు సౌకర్యం, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందించిన ఘన త సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్న చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి కారుగుర్తుకు ఓటేసి మరోసారి భారీ మెజరీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు హన్మిరెడ్డి, అశోక్‌గౌడ్, రామలింగంగౌడ్, రమేశ్, రాజేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చిట్టెం రాక

నర్వ, నవంబర్24: మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి శనివారం నర్వ మండలం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఉదయం 7 గంటలకు ఎల్లంపల్లి గ్రామం నుంచి పెద్దకడ్మూర్, కొత్తపల్లి, బెక్కర్‌పల్లి,నాగిరెడ్డిపల్లి,యాంకి,జక్కన్నపల్లి,లక్కర్‌దొడ్డి,రాయికోడ్,రాజుపల్లి, సీపూర్, కల్వాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టానున్నట్లు ఆయన తెలిపారు.ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- మక్తల్ పట్టణం, కృష్ణ మండలంలో విస్తృత ప్రచారం



మక్తల్ పట్టణంలో ముస్లిం మత పెద్దలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్ టౌన్ నవంబర్ 24: మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన పట్టణంలోని మసీదుల వద్ద ముస్లింలను కలిసి తనకు మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ఎంతోమంది మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారన్నారు. మరోసారి నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈనె 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్ గౌడ్, మైనార్టీ నాయకులు అన్వర్ హుస్సేన్, సాధిక్, మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణ మండలంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం

### కాంగ్రెస్‌కు ఓటేస్తే 50 ఏండ్లు వెనక్కి

మక్తల్ టౌన్ (కృష్ణ), నవంబర్ 24: కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే 50 ఏండ్ల వెనిక్కి వెళ్లాల్సి వస్తుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం గుడేబల్లూర్, మురార్‌దొడ్డి, మూడుమాల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఆయనకు బ్రహ్మరథంపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయరంగాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. దీంతో రైతన్నలు పొట్టకూటికోసం ఉన్న పల్లెలను వదిలి పట్నం బాట పట్టి అడ్డ కూలీలుగా మారారన్నారు. రైతులు పడ్డ కష్టాలను చూసిన కేసీఆర్ స్వరాష్ట్ర సాధన అనంతరం రైతన్నలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంతో పాటు సాగునీటి సౌకర్యం కల్పించడంతో రైతన్నలు తిరిగి పల్లెకు చేరుకొని రెండు పంటలు పండిస్తూ సంతోషంగా ఉన్నారన్నారు. తిరిగి కాంగ్రెస్ మాటలే నమ్మి ఓటేస్తే పొలాలన్నీ బీళ్లుగా మారు తాయన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రాష్ట్రంలో మరొకసారి సంక్షేమ ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమా వెంకటరెడ్డి, సర్పంచులు మహాదేవమ్మ, దేవేంద్రప్ప, తాయమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ గౌడ, నాయకులు ఆంజనేయులు, శివరాజ్ పాటిల్, అమ్రేశ్, శంకరప్ప, విజయ్ గౌడ్, దేవప్ప, మోనేశ్, జమ్మన్న, అశోక్ గౌడ్, వెంకటేశ్, అంజప్ప, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

ఆత్మకూరు, నవంబర్ 24: మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్‌కే సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పట్టణంలోని మసీదుల వద్ద ముస్లింలను కలిసి కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు మైనార్టీలను ఓటుబ్యాంకుగానే గుర్తించా రన్నారు. బీఆర్ఎస్ పాలనలో మైనార్టీలకు సముచిత స్థానం కల్పించి వారి సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. డిప్యూటీ సీఎం పదవి ముస్లింకు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో మైనార్టీలందరూ బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు, బూత్‌స్థాయి ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

### అమరచింతలో..

అమరచింత, నవంబర్ 24: వెనకబడ్డ అమరచింతను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కౌన్సిలర్లు సింధూ విజయ్, లేనిన్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు గౌడ్, పెద్ద బాలరాజు ప్రజలను కోరారు. శుక్రవారం వారు కార్యకర్తలతో కలిసి పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎ కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### నర్వ మండలంలో..

నర్వ, నవంబర్ 24: మండలంలోని కల్వాల, నర్వ, పెద్దకడ్మూర్, లంకాల, యాంకి, కుమార్‌లింగంపల్లి, ఉందెకోడ్, పాతర్‌చేడ్, రాయికోడ్ తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ఆభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందించేందుకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటెయ్యాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, కిరణ్ ప్రకాశ్‌రెడ్డి, అయ్యన్న, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అమరచింతలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నర్వమండలంలో..